ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 19.08.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బీహార్ లో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణతో సహా వివిధ అంశాలపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తలెత్తిన వాదోపవాదల వల్ల పార్లమెంటు ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.
2. రాజస్థాన్‌లోని కోట-బుండి వద్ద 1,507 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ అభివృద్ధికి కేబినెట్ ఆమోదం తెలిపిందని సమాచార ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
3. భవిష్యత్ మిషన్లకు నాయకత్వం వహించడానికి భారతదేశంలో పెద్ద సంఖ్యలో వ్యోమగాములను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
4. ఇండి కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి సుదర్శన్ రెడ్డి పేరును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు.

--------------------

**REV PARLIAMENT - ADJOURNED**

బీహార్ లో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణతో సహా వివిధ అంశాలపై అదికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తలెత్తిన వాదోపవాదల వల్ల ఈరోజు పార్లమెంటు ఉభయ సభల కార్యకలాపాలు అంతరాయం కలిగింది. లోక్‌సభ మూడుసార్లు వాయిదా పడగా, రాజ్యసభ ఒకసారి వాయిదా పడింది. మూడవ వాయిదా అనంతరం సాయంత్రం 4 గంటలకు లోక్‌సభ సమావేశమైనప్పుడు, ప్రతిపక్ష పార్టీ ఎంపీలు బీహార్ లో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ

అంశంపై నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. గందరగోళ వాతావరణం మధ్య, లోక్‌సభ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సవరణ) బిల్లు 2025ను ఆమోదించింది. సభను పనిచేయడానికి అనుమతించాలని ప్రిసైడింగ్ ఆఫీసర్ నిరసన వ్యక్తం చేస్తున్న సభ్యులను కోరినప్పటికి ఫలితం లేకపోవంతో. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సవరణ) బిల్లు, 2025 ఆమోదం పొందిన తర్వాత రేపటికి వాయిదా వేశారు.

రాజ్యసభలో కూడా ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. సభ ఉదయం 11 గంటలకు సమావేశమైనప్పుడు, డిప్యూటీ చైర్మన్ హరివంశ్ వివిధ రాజకీయ పార్టీల నుండి వివిధ అంశాలకు సంబంధించి అందిన 20 వాయిదా నోటీసులను తిరస్కరించారు. దీని తర్వాత ప్రతిపక్ష సభ్యులు బీహార్ లో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ అంశంపై నినాదాలు చేయడం ప్రారంభించారు. హరివంశ్ జీరో అవర్‌ను నిర్వహించడానికి ప్రయత్నించినప్పటికి ప్రతిపక్ష సభ్యులు తమ నిరసనను కొనసాగించారు. గందరగోళం కొనసాగడంతో, డిప్యూటీ చైర్మన్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి సమావేశమైనప్పుడు, సభ గనులు, ఖనిజాలు (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ బిల్లు, 2025 ను ఆమోదించి సభను రేపటికి వాయిదా వేశారు.

**NSD**

----------------------

**REV RS -MINES AND MINERALS**

పార్లమెంటు గనులు, ఖనిజాలు సవరణ బిల్లు 2025ను ఆమోదించింది, లోక్‌సభ ఇప్పటికే ఈ బిల్లును ఆమోదించిగా రాజ్యసభ ఈరోజు ఆమోదించింది. ఈ బిల్లు గనులు, ఖనిజాలు అభివృద్ధి, నియంత్రణ చట్టం 1957ను మరింత సవరిస్తుంది. దీని ప్రకారం లీజుదారులు ఇప్పటికే ఉన్న లీజుకు ఇతర ఖనిజాలను జోడించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవచ్చు. కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాలు, ఇతర పేర్కొన్న ఖనిజాలను చేర్చడానికి,

అదనపు మొత్తాన్ని చెల్లించాల్సిన అవసరం లేదు. వీటిలో లిథియం, గ్రాఫైట్, నికెల్, కోబాల్ట్, బంగారం, వెండి వంటి ఖనిజాలు ఉన్నాయి.

**NSD**

----------------------

**REV CABINET**

రాజస్థాన్‌లోని కోట-బుండి వద్ద 1,507 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ అభివృద్ధికి కేబినెట్ ఆమోదం తెలిపిందని సమాచార ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ ప్రాజెక్టులో 20 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో 1000 మంది పీక్ అవర్ ప్రయాణీకులు ఉండగలిగిన  టెర్మినల్ భవనం నిర్మాణం కూడా ఉంది. కోట, భారత్ విద్యా శిక్షణ కేంద్రంగా, రాజస్థాన్ పారిశ్రామిక రాజధానిగా గుర్తింపు పొందింది. విద్యా, పారిశ్రామిక రంగాలలో దీని ప్రాముఖ్యత గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుగా మారుస్తుంది.

**SB ASHWIN VAISHNAV**

ఒడిశాలో 8,307.74 కోట్ల రూపాయల వ్యయంతో 6-లేన్ల యాక్సెస్-నియంత్రిత క్యాపిటల్ రీజియన్ రింగ్ రోడ్ నిర్మాణానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపిందని తెలిపారు. ఈ భువనేశ్వర్ బైపాస్ కటక్, భువనేశ్వర్ - ఖోర్ధా నగరాల నుండి భారీ వాణిజ్య ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు ప్రయోజనాన్ని అందిస్తూ, సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచి, లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గిస్తుంది.  ఈ ప్రాజెక్ట్ దాదాపు 74.43 లక్షల ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలను, 93.04 లక్షల పరోక్ష ఉద్యోగ అవకాశాలను కూడా సృష్టిస్తుంది.

**SB ASHWIN VAISHNAV**

**NSD**

----------------------

**PM- SHUKLA INTERACTION**

భవిష్యత్ అంతరిక్ష మిషన్లకు నాయకత్వం వహించడానికి భారతదేశంలో పెద్ద సంఖ్యలో వ్యోమగాములను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాతో సంభాషిస్తూ మోదీ ఈ ప్రకటన చేశారు. భారత్ ఇప్పుడు రెండు ప్రధాన మిషన్లను కలిగి ఉందని, అవి భారత్ స్పేస్ స్టేషన్, గగన్యాన్ అని ఆయన వ్యాఖ్యానించారు. భవిష్యత్ లో చేసే అంతరిక్ష ప్రయోగాలకు శుక్లా అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా శుక్లా మాట్లాడూతూ... ఈ అంతరిక్ష యాత్ర విజయం దేశానికి పెద్ద విజయం అని అన్నారు. చంద్రయాన్-2 విజయవంతం కాకపోవడం వంటి అడ్డంకులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం స్థిరమైన బడ్జెట్‌తో అంతరిక్ష కార్యక్రమానికి మద్దతు ఇవ్వడం కొనసాగించిందని, ఇది చంద్రయాన్-3 విజయానికి దారితీస్తుందని ఆయన అన్నారు.

**NSD**

----------------------

## OFFICER TRAINEES

ఇండియన్ ఫారిన్ సర్వీస్ ఆఫీసర్ ట్రైనీలు ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రపతి... 2047 నాటికి వికసిత్ భారత్‌గా మారాలనే లక్ష్యంతో, దేశీయ అవసరాలకు అనుగుణంగా దౌత్య ప్రయత్నాలు ఉండాలని అన్నారు.

**NSD**

----------------------

## EC- INITIATIVES

గత ఆరు నెలలుగా, ఎన్నికల ప్రక్రియను క్రమబద్ధీకరించడం మెరుగుపరచడం లక్ష్యంగా ఎన్నికల కమిషన్ అనేక కార్యక్రమాలు చేపట్టింది. అన్ని వాటాదారులతో భాగస్వామ్యం, ఎన్నికల వ్యవస్థలను బలోపేతం చేయడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, ఓటింగ్

సౌలభ్యం, ఓటర్ల జాబితాల స్వచ్ఛత, సామర్థ్య నిర్మాణం వంటి కార్యక్రమాలను చేపట్టాయని ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

----------------------

**INDI – VP CANDIDATE**

ఇండి కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి సుదర్శన్ రెడ్డి పేరును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు. ఈ రోజు న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖర్గే.... ఇది సైద్ధాంతిక యుద్ధమని, అన్ని ప్రతిపక్ష పార్టీలు అంగీకరించాయని, అందుకే తాము పోటీ చేస్తున్నామని అన్నారు. ఈ నెల 21న సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తారని కూడా తెలియజేశారు.

**BYTE KHARGE**

**NSD**

-----------------------------

**LS - VIKSIT KRISHI SANKALP ABHIYAN**

ఈ ఏడాది అక్టోబర్ 3న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ ప్రభుత్వం ప్రారంభిస్తుందని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. లోక్ సభ లో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి... రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తల మధ్య ప్రత్యక్ష సంభాషణలు ప్రోత్సహించడమే ఈ ప్రచారం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ ప్రచారంలో వేలాది మంది శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలకు వెళ్లి రైతులతో సంభాషించి ఆహార ఉత్పత్తులను పెంచడానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాల గురించి వారికి తెలియజేస్తారని చౌహాన్ చెప్పారు.

**NSD**

----------------------

**EAM-RUSSIA VISIT**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు రష్యాలో పర్యటిస్తారు. రేపు మాస్కోలో జరిగే వాణిజ్య, ఆర్థిక, శాస్త్ర, సాకేతిక, సంస్కృతిక సహకారంపై భారత్, రష్యా అంతర్ ప్రభుత్వ కమిషన్ 26వ సదస్సుకు డాక్టర్ జైశంకర్ సహ అధ్యక్షత వహిస్తారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పర్యటన సందర్భంగా జైశంకర్ రష్యా విదేశాంగ మంత్రి సర్గి లావ్రోవ్ తో చర్చలు జరుపుతారు. రెండు దేశాల వ్యాపార సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తారు. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇరువురు నాయకులు ద్వైపాక్షిక సమీక్ష జరుపుతారు.

**NSD**

**---------------------**

**PUTIN – TRUMP CALL**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈరోజు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ట్రంప్ ఇటీవల వాషింగ్టన్‌లో జెలెన్ స్కీ యూరోపియన్ నాయకులతో జరిపిన చర్చల తర్వాత ఈ సంభాషణ జరిగిందని క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషాకోవ్ తెలిపారు. శాంతి ప్రయత్నాలను ప్రోత్సహించడంలో ఆయన పాత్రను ప్రశంసించారు. ఇద్దరు నాయకులు భవిష్యత్ చర్చలలో ఉన్నత స్థాయి అధికారులను పాల్గొనేలా చర్చించారు ఉక్రెయిన్ ఇతర అంతర్జాతీయ సమస్యలపై సంప్రదింపులు జరపడానికి అంగీకరించారు.

**NSD**

**---------------------**

**RAJADURAI DP-I 19.08.2025**

**PM- SHUKLA INTERACTION**

Prime Minister Narendra Modi has highlighted the need to build a

large pool of astronauts in India to lead future missions. Mr Modi made this statement while interacting with Group Captain Shubhanshu Shukla in New Delhi yesterday. He remarked that India now has two major missions ahead, Bharat Space Station and Gaganyaan. The Prime Minister emphasized that Shukla's experience would be of great value in these upcoming endeavours.

**(S/B- PM MODI)**

**<https://x.com/narendramodi/status/1957653923160072474>**

Responding to the Prime Minister, Mr. Shukla said that this achievement is a major success for the country. He further pointed out that despite setbacks such as Chandrayaan-2 not being successful, the Government continued to support the space program with consistent budgeting, leading to the success of Chandrayaan-3.

**(S/B - SHUKLA)**

**<https://x.com/narendramodi/status/1957653923160072474>**

Mr Shukla had returned to India on Saturday after his historic visit to the International Space Station (ISS). During the meeting, the Prime Minister expressed pride at Mr Shukla's feat. Mr Shukla gifted the Axiom-4 mission patch to Prime Minister Modi and showed him pictures of the Earth taken from the International Space Station.

**<><>VISHNU/PALLAVI 1357 HRS**

**GAURAV** **EP I**
**19.08.25**

**REV CABINET**

Cabinet has approved development of Green Field Airport at Kota-Bundi in Rajasthan at an estimated cost of 1,507 crore rupees. The project includes construction of Terminal Building spanning an area of 20 thousand square meters capable of handling 1000 Peak Hour passengers. **Kota is recognised as the industrial capital of Rajasthan. Kota is also renowned as the Educational Coaching Hub of India. Its prominence in educational and industrial sectors makes the Greenfield Airport a critical infrastructure project, aimed at addressing the anticipated traffic growth in the region.**